సైఫాబాద్‌లో కార్గిల్ విజయ్‌దివస్ వేడుకలు

మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్ విచ్చేసి కొవ్వొత్తులను వెలిగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్ పాల్గొన్నారు.

–సుల్తాన్‌బజార్, జూలై 26

శాకాంబరిగా నల్లపోచమ్మ అమ్మవారు



లంగర్‌హౌస్ డివిజన్‌లోని గొల్లబస్తీలో ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో శుక్రవారం శాకాంబరి అవతారంలో అమ్మవారు పూజలందుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు నాగేంద్రప్రకాశ్‌రెడ్డితో పాటు నాయకులు ఇంద్రసేనారెడ్డి, వసంత్‌రెడ్డి, గరిశె కార్తీక్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూలై 26

క్లోరిన్ మాత్రల పంపిణీ..

వర్షాకాలం దృష్ట్యా పాతనగరంలోని పురానీ హవేలీ, హుస్సేనీ మొహల్లా, జైనాబ్‌నగర్‌కాలనీ, తాలీం గల్లీ, ఏక్ ఖానామసీద్, నూర్‌ఖాన్ బజార్ తదితర ప్రాంతాలలో జలమండలి నాణ్యత పరీక్షల విభాగం బృందం పర్యటించి నీటి నమూనాలు సేకరించి క్లోరిన్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ లక్ష్మి, కె. మనోజ్ ఉన్నారు.

– అబిడ్స్, జూలై 26

బోనాలకు ఆలయాలు ముస్తాబు

కాచిగూడ,జూలై 26: ఆషాఢ బోనాలను కాచిగూడ చెప్పల్‌బజార్ యంగ్‌మెన్ అసోసియేషన్ నిర్వాహకులు లడ్డూయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ అమ్మవారి ఆలయం లేకున్నా ప్రతియేడు సికింద్రాబాద్ మహంకాళి ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని తీసుకువచ్చి అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ నెల 28వ తేదీన రాత్రి 8 గంటలకు అమ్మవారి రథోత్సవాన్ని నిర్వహిస్తారు. 29వ తేదీన అ మ్మవారి వేదిక ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల నడుమ ఊరేగింపు ఉంటుందని లడ్డూయాదవ్ తదితరులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్‌యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.



ముస్తాబైన డిజిటల్ లైటింగ్ సిస్టమ్, అమ్మవారి స్వాగత వేదికలు

కొలువైన అమ్మవారు

మహంకాళి టెంపుల్ వద్ద ఏర్పాట్ల పరిశీలన..

ఏర్పాట్లపై చర్చిస్తున్న డీసీపీ, డీసీ తదితరులు

అంబర్‌పేట : ఆదివారం జరిగే అంబర్‌పేట మహంకాళి అమ్మవారి బోనాలను పురస్కరించుకొని ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తదితరులు శుక్రవారం బోనాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం జరిగే బోనాల జాతర, సోమవారం జరిగే రంగం కార్యక్రమాలపై దేవస్థాన సేవా సమితి ప్రతినిధులతో డీసీపీ, డీసీ తదితరులు చర్చించారు. కాచిగూడ ఏసీపీ రఘు, అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్, ఏఎంఓహెచ్ హేమలత, సమితి ప్రధాన సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ ..

అంబర్‌పేట : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబర్‌పేట మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్‌ల నేతృత్వంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, ప్రధాన సలహాదారులు డా.మార్త రమేశ్, నక్క రమేశ్, ఉపాధ్యక్షులు ఎ.అంజయ్య, కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, సభ్యులు ఆవుల రాములు, వనం రమణ, డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ.దామోదర్, కడిగె శ్రీనివాస్, నాయకులు ఎంజాల విజయ్‌కుమార్, బింగి రమేశ్, ఎనుగంటి దిలీప్‌కుమార్, మహిళా నాయకురాళ్లు చిలక కల్పన, నీరజ తదితరులతో పాటు పద్మశాలి కులస్తులు మేళతాళాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి పట్టు చీర, పూలు, పండ్లు, గాజులు సమర్పించారు. దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్‌గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్తున్న పద్మశాలీలు

అన్నదానం ..

చిక్కడపల్లి : జవహర్‌నగర్‌లోని శ్రీ వరాల పోచమ్మ ఆలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎ .కనకరాజు యాదవ్, చైర్మన్ సి.హెచ్.నిరంజన్,కోశాధికారి బండారు శ్రీరాములు ఉన్నారు.

బోనాల ఏర్పాట్లకు చర్యలు..

మెహిదీపట్నం : బోనాల కోసం అమ్మవారి ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. రంగులు వేసే పనులను ఆలయాల నిర్వాహకులు పూర్తి చేశారు. శుక్రవారం విద్యుత్ దీపాలను అలంకరించారు. గుడిమల్కాపూర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద మైదానాన్ని చదును చేసే పనులను ఎంఐఎం నాయకుడు ఇబ్రహీం నాయకుడు నాగేందర్‌తో కలిసి పర్యవేక్షించారు.

విదేశాలలోబోనాలకు ఆదరణ..

బోనాలకు విదేశాలలో ఆదరణ ఉందని కాచిగూడ మాజీ వార్డు సభ్యురాలు ధాత్రిక్ సునీత తెలిపారు. రాంకోఠిలోని మహంకాళి అమ్మవారి ఘటం శుక్రవారం ఊరేగింపు సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, వాసు, శ్రీనివాస్, సంతోష్, నర్సింహ తదితరులు దర్శించుకున్నారు.

ఘటం ఊరేగింపులో.. బీఆర్ఎస్ నాయకులు

అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు

ఎల్లమ్మ ఆలయంలో.. ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్

నల్లపోచమ్మ ఆలయం వద్ద మైదానాన్ని చదును చేస్తున్న నాయకులు

30న సీల్‌వెల్ సుస్వరాలు..

రవీంద్రభారతి, జూలై 26 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఫౌండేషన్ , ఆర్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు దాశరథి, సినారే జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రముఖులకు సినారే ఆత్మీయ పురస్కారం, దాశరథి సాహిత్య పురస్కారం, సినారే జీవిత సాఫల్యపురస్కారాల కార్యక్రమం రవీంద్రభారతిలోని మెయిన్ హాల్ నిర్వహించనున్నట్లు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ బొక్కా భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆమని సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్డు రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, సాహితీవేత్త నాళేశ్వరం శంకరం, డా.ఎల్.వి గంగాధరశాస్త్రీలకు పురస్కారాలను బహూకరించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గాయని ఆమని బృందంచే సీల్‌వెల్ సుస్వరాలు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు, వీక్షకులు భారీగా తరలిరావాలన్నారు.

సంగీత్ విద్యాలయంలో ఫైన్‌ఆర్ట్స్‌అండ్ డిజైన్‌కోర్సులు

అంబర్‌పేట, జూలై 26 : వివేకవర్ధిని సంగీత్ మహా విద్యాలయం సంగీతంలో విద్యార్థులకు శిక్షణనిస్తూ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ కోర్సును ప్రవేశపెడుతున్నట్లు వివేకవర్ధిని ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు సదాశివ్ సాప్రీకర్ తెలిపారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని గురువారం విద్యార్థులు, గురువులు కలిసి కచేరి, సితార్, నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివేక్‌వర్ధిని సంగీత్ మహావిద్యాలయ ఒకే గొడుగు కింద మ్యూజిక్ కళలకు సంబంధించిన శిక్షణతో పాటు సర్టిఫికేట్‌తో కూడిన పెయింటింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాలయం చైర్మన్ ప్రకాశ్ తుల్జాపుర్కర్ మాట్లాడుతూ సంగీతంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించే అఖిల భారతీయ గంధర్వ మహా విద్యాలయ సౌజన్యంతో పరీక్షలు నిర్వహించి బీఏ, ఎంఏ సమానమైన సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ సువర్ణ నైక్ మాట్లాడుతూ నాటా, బీఎఫ్ఏలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఎంట్రెన్స్ కోచింగ్‌లో చేరవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 83329 76931లలో సంప్రదించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు సదాశివ్ సాప్రీకర్

ముత్యాలమ్మ ఆలయ పాటల సీడీ ఆవిష్కరణ

నాంపల్లి బజార్‌ఘాట్ చౌరస్తాలోని చారిత్రాత్మక బంగారు ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ చైర్మన్ జిట్టా గోపాల్, అధ్యక్షుడు రమేశ్ జైస్వాల్, ప్రధాన కార్యదర్శి బి. అర్జున్‌యాదవ్, కోశాధికారి ఎ.లక్షణ్‌రావు పాల్గొని ఆలయం పాటల ఆడియో సీడీని ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా సల్లకుండతో కార్యక్రమాలను ప్రారంభించారు. 28న భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పిస్తారని, 29న బలిగంప, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు.

– తెలుగు యూనివర్సిటీ, జూలై 26

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఏబీవీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల కేంద్రంగా ఏబీవీపీ నాయకులు విశ్వవిద్యాలయాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ లలో అశాస్త్రీయంగా పెంచిన పీజీ, ఇంజినీరింగ్ కోర్సుల ట్యూషన్ ఫీజులను, పరీక్షా ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

– సుల్తాన్‌బజార్, జూలై 26

అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలి

కాలనీలలో, బస్తీలలో అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకిలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ జీహెచ్ఎంసీ సర్కిల్ –13 డిప్యూటీ ఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌కుమార్‌లతో సమావేశ మయ్యారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

– మెహిదీపట్నం, జూలై 26

బోనాల వేడుకలు

తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలను నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్,ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి గృహకల్ప ఆవరణలోని అమ్మవారి ఆలయంలో ఉద్యోగినులు బోనాలతో తరలివచ్చి పూజలను నిర్వహించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ పా ల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్

సినారె సాహిత్యంపై అధ్యయనం చేయాలి

సినారె సాహిత్యం పై లోతైన అధ్యయనం చేయాలని గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. ప్రముఖ మహిళా సాంస్కృతిక సేవా సంస్థ రాగరాగిణి నిర్వాహణలో శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో డాక్టర్ సినారె జయంతి సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సినారె సాహిత్యపురస్కారాన్ని రచయిత్రి డాక్టర్ సి.మృణాళినికి బహూకరించి మాట్లాడారు. రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, సంస్థ అధ్యక్షులు రమణ కుమారి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, జూలై 26

ఎంబీఏ రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 26 : ఓయూ పరిధిలోని ఎంబీఏ (ఎంఏఎం) పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

ఎంఫార్మసీ..పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ లో ఎంఫార్మసీ పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలి, కాలపరిమితి పూర్తైన వారికి వన్‌టైం చాన్స్ అవకాశం కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2000 తర్వాత ఎంఫార్మసీలో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. ఈ కోర్సులు అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును వచ్చే నెల 22 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు, పరీక్షా తేదీల పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని అన్నారు.

పరాయి దేశ ప్రజల కంటే దేశ ప్రజలు తక్కువైపోయారా

కాచిగూడ, జూలై 26 : ఇతర దేశాలకు ఇచ్చే రాయితీలు దేశంలోని బీసీలకు ప్రధాని నరేంద్రమోదీ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆరోపించారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. బీసీల సమస్యల సాధనకై వచ్చే నెల 5,6,7 తేదీలలో వేలాది మందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భూటాన్‌కు రూ.2,068 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు, మారిషస్‌కు రూ.370 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు మొత్తం రూ.3,783 కోట్లను కేటాయించి, ఈ దేశంలో ఉన్న 80 కోట్ల మంది బీసీలకు రూ.2300 కోట్లు కేటాయించడం విడ్డూరమన్నారు. బీసీల బడ్జెట్‌ను కేంద్రం రూ.25 లక్షల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

అబిడ్స్, జూలై 26 : ఆపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్, ఎస్‌టీఎఫ్ టీమ్‌లు నిర్వహించిన తనిఖీల్లో శుక్రవారం బాబా బాలక్‌దాస్‌మల్ ప్రాంతంలో దాడులు నిర్వహించారు. రాజ్ కిరణ్ సింగ్ అలియాస్ దేవ్ వద్ద 1.3 కిలోల గంజాయి పట్టుకున్నట్లు ఎక్సైజ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపారు. చోటా అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడులలో సీఐలు ఎంపీఆర్ చంద్రశేఖర్, రామక్రిష్ణ, భాస్కర్ రెడ్డి,లతో పాటు శ్రీధర్, ప్రకాశ్, రాకేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సందీప్‌కుమార్



బీజేపీ ఓబీసీ మోర్చా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా లాలా సందీప్ కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్ ఈ నియామక పత్రాన్ని సందీప్ కుమార్‌కు అందజేశారు.

– సుల్తాన్‌బజార్,జూలై 26

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. డబుల్ గాడిద గుడ్డు

కాచిగూడ, జూలై 26: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను గాడిద గుడ్డుతో పోల్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ డబుల్ గాడిద గుడ్డని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు ఆరోపించారు. శుక్రవారం నగర బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు వెన్నుముకగా ఉన్న హైదరాబాద్ అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కృష్ణాగౌడ్, సందీప్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, ఎడెల్లి అజయ్‌కుమార్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలందించేందుకు కృషి

డాక్టర్ పల్లం ప్రవీణ్

సుల్తాన్‌బజార్, జూలై 26 : రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని ఉస్మానియా దవాఖాన జనరల్ సర్జరీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ పల్లం ప్రవీణ్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రొఫెసర్‌ల బదిలీలలో ఇక్కడే విధులు నిర్వ హిస్తున్న డాక్టర్ పల్లం ప్రవీణ్‌ను జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్‌గా ప్రభుత్వం నియమించింది. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన గాంధీలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు. మూడున్నరేళ్లుగా ఇక్కడే విధులను నిర్వహిస్తున్న ఈయన ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో జనరల్ సర్జరీ విభాగంలో ప్రొఫెసర్‌లు బదిలీ కావడంతో ఆయనను జనరల్ సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ బి. రమేశ్, డాక్టర్ సిద్దిపేట రమేశ్, డాక్టర్ రంగా అజ్మీరా, రహమాన్, ఈసీ రెడ్డి, రజనీకాంత్, సౌమ్య, పలువురు వైద్యులు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేటూరి గీతాలు.. చిరస్థాయిగా నిలిచిపోతాయి

వేటూరి గీతామృతం పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జూలై 26 : బృందావనం సాంస్కృతిక, సేవా సంస్థ తపస్వి మనోహరం ప్రచురణల సంస్థల ఆధ్వర్యంలో రచయిత్రి మాధురి ఇంగువ రచించిన వేటూరి గీతామృతం పుస్తకావిష్కరణ సభ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ గ్రంథాన్ని ఆస్కార్ పురస్కారగ్రహీత డాక్టర్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించి రచయిత్రిని అభినందించారు. వర్తమాన సినీ కథా–గేయ రచయిత లక్ష్మీ భూపాల, ప్రముఖ సాహితీవేత్త వెంకట్ గరికపాటి, విశ్రాంత బ్యాంకు అధికారి కొంపెల్ల వెంకటరావు తదితరులు పాల్గొని వేటూరి రచనాశైలి, సాహిత్య సంపద గురించి తమ ప్రసంగంలో కొనియాడారు. నిర్వహకులు వై.సుబ్రహ్మణ్యం, కార్తీక్ నిమ్మగడ్డ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రూ. 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా

వెంకటేశ్వరనగర్ కాలనీలో ధర్నానిర్వహిస్తున్న సంతోష్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులు

కార్వాన్, జూలై 26: జియాగుడాలోని వెంకటేశ్వర నగర్ కాలనీలోని సోఫా తయారీ గోదాంలో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల తండ్రి కూతురు చనిపోగా తల్లి, చిన్న కూతురు విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మెదక్ జిల్లా వలిగొండ జెడ్పీటీసీ చైర్మన్ సంతోష్ కుమార్ అధ్వర్యంలో శుక్రవారం ప్రమాదం జరిగిన భవనం ముందు స్థానికులు, బాధితుల కుటుంబ సభ్యులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా శ్రీనివాస్ ధనుంజయ్ బన్సాల్‌కు చెందిన సోఫా తయారీ పరిశ్రమలో పని చేస్తున్నాడని యజమాని నిర్లక్ష్యం కారణంగా శ్రీనివాస్, ఆయన కూతురు ప్రాణాలు పోగొట్టుకోగా అతని భార్య, చిన్న కూతురు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధ్యత వహిస్తూ బాధిత కుటుంబానికి వెంటనే రూ.50 లక్షల నష్ట పరిహారం అందించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. విజయ్, ఆది లక్ష్మయ్య, నర్సింలు, నాగరాజు పాల్గొన్నారు.

జియాగూడ మహంకాళి ఆలయంలో బోనాల ఏర్పాట్లు



జియాగూడలోని మహంకాళి ఆలయంలో బోనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయకమిటీ చైర్మన్ గొడుగు ఆంజనేయులు

కార్వాన్, జూలై 26 : ఈ నెల 28న జియాగూడలోని మహంకాళి ఆలయంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. ఈ విషయమై ఆయన శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి బోనాల ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం పురానాపూల్ నుంచి అమ్మవారి తొట్టెలను ఊరేగింపుతో తీసుకువస్తామని ఆదివారం అమ్మవారికి బోనం, పూజలు ఉంటాయన్నారు. సోమవారం అమ్మవారి ఫలహారం బండిని అలంకరించి బ్యాండు మేళాలతో తొట్టెల నిమజ్జనం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆకుల సుదర్శన్ ముదిరాజ్, పి. బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌కు బంగారు పతకం

ఎన్‌సీసీ క్యాడెట్‌ల పర్వతారోహణ శిబిరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ కే ప్రవీణ్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ నెల 13 నుండి 23 వరకు సుమారు పది రోజుల పాటు ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో నిర్వహించిన ఎన్‌సీసీ క్యాడెట్ల పర్వతారోహణ శిబిరంలో మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలకు చెందిన క్యాడెట్ కె ప్రవీణ్ అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం అందుకున్నాడు. పథకాన్ని సాధించడం పట్ల కమాండ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ శరత్, సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్ తదితరులు అభినందించారు.

– సుల్తాన్‌బజార్, జూలై 26

మైనార్టీలకు 3,003 కోట్లు కేటాయించడం హర్షణీయం